# అధికారులకు దిశా నిర్దేశం చేసిన సబ్ కలెక్టర్





**గరుగుబిల్లి పెన్ పవర్ అక్టోబర్ 5:**గరుగుబిల్లి మండలం, గరుగుబిల్లి గ్రామంలో ఈ -క్రాప్ పంట నమోదును క్షేత్ర స్థాయిలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాత్సవ తనిఖీ చేశారు. పరిశీలన అనంతరం వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం సబ్ కలెక్టర్ చేశారు. తదుపరి పార్వతీపురంలోని రిటైల్ లిక్కర్ షాపు దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి, అత్యంత జాగ్రత్తగా ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పౌష్టికాహారాన్ని అందించకుంటే సహించేది లేదు...





- **కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**
- **అంగన్వాడీ కేంద్రం తనిఖీలో అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 05 :** జిల్లాలో గల అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, సరైన విద్యా బోధన అందించకుంటే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. సీతానగరం మండలం చిన భోగిలి అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని హాజరుపట్టీని, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి నిల్వ ఉన్న గ్రుడ్లు, బియ్యం, పప్పు, ఆయిల్ తదితర సామాగ్రిని పరిశీలించారు. పిల్లల బరువు, ఎత్తులను చూసిన ఆయన కేంద్రానికి పూర్తి స్థాయిలో పిల్లలు హాజరుకాకపోవడం పట్ల ఆరా తీశారు. ప్రతి రోజూ పిల్లల వివరాలను నమోదు చేయాలని, కేంద్రానికి పిల్లలందరూ తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు. పిల్లలతో కాసేపు ముచ్చటించిన కలెక్టర్ పిల్లలకు నాణ్యత ప్రమాణాలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకున్న పిల్లల్లో వయసుకు తగిన బరువు,ఎత్తు ఉండేలా చూడాలని,ఆహారం తీసుకునే విధానం పట్ల తల్లితండ్రులకు అవగాహనా కల్పించాలని చెప్పారు. చిన్నారులు చదువు పట్ల శ్రద్ధ చూపే విధంగా అంగన్వాడి కేంద్రాల్లోనే సరైన బీజాలు పడాలని ఆయన ఆదేశించారు. చిన్నారులకు ఆట పాట విధానంలో విద్యా బోధన జరపాలని, అక్షర జ్ఞానం పొందుటకు ప్రధాన కేంద్రాలుగా అంగన్వాడీలు నిలిచిపోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల ఆరోగ్యానికి ప్రథమ కేంద్రాలుగా నిలవాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకునేలా పిల్లలకు నేర్పాలని, గర్భిణీ స్త్రీలకు టేక్ హెూం రేషన్ అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల విషయంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తిన ఉపేక్షించబోమని కలెక్టర్ తేల్చిచెప్పారు. అనంతరం సీతానగరంలో నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ-క్రాప్ పంట నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

జిల్లాలో నమోదైన ఈ-క్రాప్ పంట విధానాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీతానగరం మండలం కాశయ్య పేటలో నమోదైన ఈ -క్రాప్ పంటను యాప్ ద్వారా సరిపోయినది లేనిదీ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ -క్రాప్ పంట నమోదు పట్ల స్థానిక రైతులు స్వామి, భాను లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాప్ నమోదుతో జరిగే మేలును కలెక్టర్ రైతులకు వివరించారు. నూతన మద్యం పాలసీ పరిశీలన

నూతన మద్యం పాలసీలో భాగంగా సీతానగరంలోని ప్రోహిబీషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తులు ఆన్లైన్ చేసే విధానం, తదుపరి చేపట్టబోయే చర్యలు గురించి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటన కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ రహదారి భూసేకరణ, అటవీ అనుమతులు పూర్తి చేయండి





**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,అక్టోబర్ 05:**అల్లూరి సీతారామరాజు జిల్లా గుండా నిర్మిస్తున్న జాతీయ రహదారి 516-ఇ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో భూసేకరణ అధీకృత అధికారులు,జాతీయ రహదారుల అధికారులు, అటవీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రంపచోడవరం నుండి కొయ్యూరు,కొయ్యూరు నుండి పాడేరు,పాడేరు నుండి అరకు సెక్షన్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా సెక్షన్లలో ఎనిమిది ప్రాంతాలలో సుమారు 6.30 కిలోమీటర్ల మేర రహదారి అటవీ ప్రాంతం గుండా వెల్తున్నందున 18.22 హెక్టార్ల భూమి అవసరమని, అందుకు అనుగుణంగా సమర్పించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదం జరిగిలే తగు చర్యలు తీసుకోవాలని, రంపచోడవరం,చింతూరు, చింతపల్లి డిఎఫ్ఓలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన భూ సేకరణ వేగవంతం చేయాలని,ఆయా భూములలో ఉన్న నిర్మాణాల సర్వే త్వరితగతిన పూర్తి చేసి నష్ట పరిహారం అందజేయానికి చర్యలు తీసుకోవాలని, మూడు డివిజన్ల సబ్ కలెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. రహదారి నిర్మాణానికి అభ్యంతరం లేని ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాలలో రహదారి నిర్మాణాలను వేగవంతం చేయాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్.ఎంజే అభిషేక్ గౌడ్,సబ్ కలెక్టర్లు సౌర్యమాన్ పటేల్,కల్పశ్రీ, అపూర్వ భరత్, డిఆర్ఓ బి. పద్మావతి, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లు గుల్షన్, రవిషేక్,ఇ.ఇ శ్రీనివాస్, చింతపల్లి,చింతూరు, రంపచోడవరం డిఎఫ్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# బూదరాళ్ల ఘాట్ రోడ్, కొయ్యూరు -కాకరపాడు రోడ్లు విస్తరించాలి



**జిల్లా కలెక్టర్ కి ఎంపీపీ బడుగు రమేష్ వినతి**

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్5:**

మండలంలోని కొయ్యూరు- కాకరపాడు మధ్యగల ఆర్ అండ్ బి రోడ్డును, అలాగే బూదరాళ్ల ఘాట్ రోడ్డును విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ బడుగు రమేష్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం పాడేరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను స్వయంగా కలిసి ఆయన ఇలా విన్నవించారు. కొయ్యూరు- కాకరపాడు రోడ్డు విస్తరణ పనులు జరగకపోవడంతో నిత్యం వాహనదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే నిర్మించిన అతి కొద్ది రోజుల్లో ఎంతో ప్రాచుర్యం పొంది, జిల్లాలను కలిపే రోడ్డుగా మారిన బూదరాళ్ల ఘాట్ రోడ్డు బాగా ఇరుకుగాను, బాగా ఎత్తుపల్లాలుగాను ఉండడంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఇప్పటికే సుమారు ఆరుగురు వాహన చోదకులు మృత్యువాత పడ్డారని, ఈ రోడ్డు విస్తరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని ఆయన కలెక్టర్ కి విన్నవించారు. అలాగే మండలంలోని మంప పంచాయతీ పైడిపనుకుల గ్రామానికి రోడ్డు నిర్మించాలని, మండలంలోని రేవల్ల గ్రామానికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కేటాయించాలని ఆయన కలెక్టర్ కి విన్నవించారు. ఈ సమస్యలను విన్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్టు ఎంపీపీ బడుగు రమేష్ వివరించారు.

# విశాఖ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీలేఖ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, అక్టోబర్ 05 :**విశాఖపట్టణం ఆర్డీవోగా పి. శ్రీలేఖ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఈమె జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జిల్లాకు వచ్చారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణం.

- **కొత్తవలసలో ప్రభుత్వ బావి ఆక్రమించి వాణిజ్య దుకాణం నిర్మాణం.**

**అరకులోయ పెన్ పవర్ 5 :**ప్రభుత్వ బావి ఆక్రమించి, మట్టితో కప్పి పెట్టిన స్థలంలో అప్పలరామ్ దర్జాగా అక్రమ బినామీ వాణిజ్య దుకాణం నిర్మాణం చేస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.అరకులోయ మండల కేంద్రంలో చొంఫీ గ్రామపంచాయతీ కొత్తవలస గ్రామంలో ప్రముఖ నిర్మాణం గుత్తేదారుడు అప్పల రామ్ గ్రామంలో ప్రజలకు గతంలో ఉపయోగకరంగా ఉన్న బోరు బావి (నుయ్యి) ఆక్రమించుకొని అక్రమ బినామీ నిర్మాణం చేస్తున్నారని అందుకుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ రెవెన్యూ అధికారుల అండదండలతో అప్పల రామ్ బహుల అంతస్తుల నిర్మాణానికి పంచాయతీ నోటీసులను ధిక్కరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు పనులు నిలుపుదల చేయాలని ఇచ్చిన నోటీసులు సైతం ధిక్కరిస్తున్న గుత్తేదారుడు. అనుమతి లేని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బహుళ మూడవ అంతస్తు భవన నిర్మాణ పనులను పంచాయతీ అధికారులు నిలుపుకుదల చెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా జి ప్లస్ త్రీ భవనం, డూప్లెక్స్ ఇల్లు నిర్మాణం పనులు చేపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు, వివిధ వార్త పత్రికల్లో వచ్చిన కథానానికి చొంఫీ పంచాయతీ అధికారులు స్పందించారు. అయితే ఇల్లు పన్ను, కరెంటు బిల్లు రసీదు చూపించుకొని బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సబమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గిరిజన చట్టాలు కొత్తవలస గ్రామానికి వర్తించదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. 1/70 ఆదివాసి చట్టాలు కొత్తవలస గ్రామంలో వర్తించదన్నట్లుగానే ఇస్తానుసారంగా దర్జాగా ప్రభుత్వా అనుమతి లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం నిర్మిస్తున్నారని పలువురు గగోలు పెడుతున్నారు. మండలంలోని స్థానిక పాలకుల అండదండలతోనే ఆ గుత్తేదారుడు అక్రమ బినామీ నిర్మాణాలు నిర్మిస్తున్నారని, పల్లెటూరులో సైతం ప్రభుత్వా అనుమతిలేని బహుళ అంతస్తులు వాణిజ్య సముదాయం నిర్మాణం చేపడుతున్నారని విమర్శాలు వినిపిస్తున్నాయి. అనుమతి లేని అక్రమ బినామీ నిర్మాణాలపై జిల్లా అధికారులు చొరవ తీసుకుని నిర్మాణా పనులు నిలుపుదల చేయాలని స్థానిక గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.



వివరణ చొంఫీ పంచాయతీ అధికారులకు వివరణ కోరగా చొంఫీ పంచాయతీ కొత్తవలసలో నిర్మాణం చేయు బహుళ అంతస్తులకు ఎటువంటి ప్రభుత్వ అనుమతి మంజూరు చేయలేదని తెలిపారు. రెవెన్యూ అధికారులకు వివరణ కోరగా రెవిన్యూ శాఖ నుండి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని స్పష్టం చేశారు.

# గుడ్డ సంచులు వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి

● ప్లాస్టిక్ ను విడనాడండి పుర్రె సురేష్ యాదవ్





**ములగాడ,పెన్ పవర్, అక్టోబర్ 05 :**
జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 59 వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ రైతు బజార్ వద్ద కోరమండల్ మహిళ ఉద్యోగుల ఆధ్వర్యం లో సి. ఎస్. ఆర్. డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో శనివారం గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ నాయ కులు పుర్రె సురేష్ యాద ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా గుడ్డ సంచుల పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. రైతు బజార్ కి వచ్చే ప్రతి ఒక్కరి దగ్గర నుంచి ప్లాస్టిక్ సంచులను తీసుకొని ఈ యొక్క గుడ్డ సంచిని వారికి అంద జేసి ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ ని విడనాలని పర్యావరణ పరిరక్షణకై తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పుర్రె సురేష్ యాద వ్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సి ఎస్.ఆర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ, రాజీవ్ మరియు కోరమండల్ మహిళా ఉద్యోగులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డిడిఓ సెక్రెటరీని సన్మానించిన సర్పంచ్ ఎంపీటీసీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్05:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపుపేట పంచాయతీ డిడిఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న కిట్లంగి బాలకృష్ణను స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ దుస్సాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కవరపు పేట పంచాయితీలో సుమారు పది సంవత్సరాలు డిడిఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి పంచాయితీ అభివృద్ధికి కృషి చేసిన సెక్రటరీ బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, బదిలీపై తాను ఎక్కడికి వెళ్లినా వృత్తిరిత్య ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. పంచాయతీలో ఆయన చేసిన సర్వీసును కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి తగాదాలో మృతి చెందిన వ్యక్తి



**ములగాడ,పెన్ పవర్,అక్టోబర్ 05** :జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం 62 వ వార్డు శెట్టిబలిజ వీధిలో శుక్రవారం అర్ధరాత్రి ఘోరం జరిగింది. ఆస్తి తగదా గొడవలో జరిగిన పెనుగులాటలో వాసు (45) ఘటన స్థలంలోనే తలకు బలమైన గాయం తగలడం వలన మృత్యువాత చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఈలా ఉన్నాయి. వరలక్ష్మి అనే మహిళ నివసించే ఇల్లు ఆమె తదనంతరం వచ్చిన తగాదాలే ఆ వ్యక్తి మరణానికి కారణమని తెలియజేశారు. వరలక్ష్మి చనిపోయిన తర్వాత ఆ ఇల్లుని కాజే యాలని జరిగిన పరిణామంలో మృతుడు వాసు ట45ఊ బలి అయిపోయాడని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని దొండపర్తి నివాసితుడు పవన్ సాయిని అదుపులో తీసుకున్నామని సి.ఐ విద్యాసాగర్ తెలియజేశారు.

# రోటరీ క్లబ్ సహకారంతో స్వయం ఉపాధి



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 05:**జివీఎంసీ72వ వార్డు లో గల గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ఇచ్చి, రోటరీ కుట్టు మిషన్ల ట్రైనింగ్ సెంటర్లో పదిమందికి ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లు ట్రైనింగ్ స్టార్ట్ చేయడం జరిగినది. ఈ ట్రైనింగ్ సుమారు 14 రోజులు ఉంటుందని, వీరికి ట్రైనింగ్ కంప్లీట్ అయిన తర్వాత పది ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను అక్టోబర్ 20వ తారీకున వారికి అందజేస్తామని, ఒక్కో ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్ సుమారు 25000 - 30000 వేలు రూపాయలు ఉంటుందని, రోటరీ క్లబ్ ద్వారా ఈ పదిమందికి ఉపాధి కల్పిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ అన్నారు .ఈ ఎంబ్రాయిడరీ మిషన్లు రోటరీ క్లబ్ కి రావడానికి తోడ్పడిన పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ సుబ్బారావు కి మరియు ప్రస్తుత గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్టర్ రాజు, సెక్రెటరీ సూర్యనారాయణ, రోటరీ ఫ్రీ హెూమియో క్లినిక్ డాక్టర్ జ్యోష్న మరియు టైలరింగ్ ట్రైనర్ సైలజ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సెక్రటరీ, వీఆర్వోలను సన్మానించిన సర్పంచ్, సచివాలయం సిబ్బంది






● సెక్రటరీ వీఆర్వో పంచాయతీలో చేసిన సర్వీసులు కొనియాడిన సర్పంచ్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సచివాలయం సెక్రెటరీ గడుతూరి కళ్యాణ్ కృష్ణ, వీఆర్వో పద్మాలను స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సచివాలయం సెక్రటరీ కళ్యాణ్ కృష్ణ, వీఆర్వో పద్మ మంచి సర్వీసును అందించారని,ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని అన్నారు. వారు ఇక్కడి నుండి బదిలీపై వెళ్ళటం పంచాయితీ ప్రజలకు బాధాకరమైన వృత్తిరీత్యా బదిలీలు తప్పవు కనుక వారు ఏ ప్రాంతంలోకి వెళ్లిన మరింత ఉన్నతమైన సర్వీస్ అందించి ఉద్యోగరీత్యా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ని ఫ్యాషన్ గా కాకుండా రక్షణ కవచంగా ధరించండి

● వాహనదారుడు మరియు వెనుక కూర్చున్న వ్యక్తి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి
● ట్రాఫిక్ సి.ఐ షణ్ముఖరావు




**ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 05 :**పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం హార్బర్ విభాగం ట్రాఫిక్ సి.ఐ ఎస్ షణ్ముఖరావు శనివారం వాహనదారులను హెచ్చరించారు. ఆ వివరాలు ఈలా ఉన్నాయి. వరస రోడ్డు ప్రమా దాలలో హెల్మెట్ దారుణ లేకుండా ఉండేవారే ఎక్కువగా చనిపోతున్నారని కొన్ని సర్వేలు వెల్లడించాయ ని ఆయన అన్నారు. ఈ మేరకు ఇదే అంశంపై సిటీ పోలీస్ కమిషనర్ శంకాబ్రత బగ్చి పలు సూచనలు తెలియజేశారని ఆయన అన్నారు. హెల్మెట్ ను వాహనదారులు పోలీసు వారి నుంచి రక్షణ కోసం పెట్టుకోకూడదని తమ రక్షణ కోసం పెట్టుకోవాలని సూచించారు. ఈ మేరకు నేవెల్ డాక్ యార్డ్ లో ఓ ఉద్యోగి వాహ నం ప్రయాణం చేస్తుండగా తలకు బలమైన గాయం తగలడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే ఆ సమ యంలో మృతుడు హెల్మెట్ పెట్టుకున్నాడు తప్ప హెల్మెట్ ని లాక్ చేయడం మర్చిపోవడం తో కింద పడిపోయిన వెంటనే హెల్మెట్ పక్కకు వెళ్లిపోయింది ఆ సమయంలో హెల్మెట్ అతనికి రక్షణ ఇచ్చేది హెల్మెట్ ని ఫ్యాషన్ గా కాకుండా రక్షణ కవచంగా ప్రతి ఒక్కరు మలుచుకోవాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెల నుంచి వాహనదారుడు మరియు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే నిబంధన తీసుకొచ్చామని సిటీలో ఇప్పటికే ఆ నిబంధన కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. హెల్మెట్ పెట్టుకోకపోతే 1035 రూపాయలు అపరాధ రుసుము వేయ డం జరుగుతుందని, అలాగే మూడు నెలలు లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.
ఈ విషయాన్ని గమనించి ట్రాఫి క్ వారి నిబంధ నలకు సహకరించాలని ఆయన కోరారు. ఇప్ప టివరకు పారిశ్రామిక ప్రాంతంలో 1500 మంది వాహన చోదకుల లైసెన్స్ సస్పెండ్ చేయడం జరిగిందని సమాచారం తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న విఆర్ఓ గంగాభవాని ని సన్మానించిన సర్పంచ్ దంపతులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వీఆర్వో గంగాభవాని ని స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణవంశీ దంపతులు,వైస్ ఎంపీపీ సచివాలయం సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవంశీ మాట్లాడుతూ పెదవలస పంచాయతీలో వీఆర్వోగా గంగాభవాని ఎనలేని సర్వీస్ అందించారని,ముఖ్యంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల విషయంలో అర్హుడైన ప్రతి లబ్ధిదారులకి అందించటానికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల వైస్ ఎంపీపీ సప్ప గడ్డ ఆనంద్, వార్డు సభ్యులు దొరబాబు, త్రినాధ్, నాయకులు గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే కార్మికుల హక్కుల సాధన సిఐటియు





**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 05:**కార్మిక ఐక్యతే స్ఫూర్తితో పోరాట సాధనం చేసి హక్కుల ఫలం సాధించడం, సిఐటియు. లక్ష్యం. అని జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో 77వ వార్డు కే ఎన్ పాలెం, నమ్మి దొడ్డి, గొల్లపేట, పీట్టవాని పాలెం లలో పనిచేస్తున్న పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గాజువాక జోన్ కమిటీ జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ అధ్యక్షాన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షుడు పి. వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 10 వరకు చేసిన సమ్మె ఒప్పందాలు, సంక్రాంతి కానుక వెయ్యి రూపాయలు, చనిపోయిన కార్మికుల కుటుంబం కోసం ఎక్సిగేసియా, మట్టి ఖర్చులు, పెంపుదల, రిటైర్మెంట్ బెనిఫిట్, అమల చేయాలన్నారు. విజయవాడ వరద సహాయార్థం వెళ్లిన కార్మికులకు, సెలవులు, మెడికల్స్ క్యాంపస్ నిర్వహించడం, రెండు జతల బట్టలు, కుట్టుకూలీ తదితర కార్మికుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం చర్య తీసుకోవాలి అని అన్నారు. కార్మికుల జీతం నుండి కట్ చేసిన ఇన్ కం టాక్స్ సొమ్ము వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో, వర, నారాయణమ్మ, వేణు, ఉమాదేవి, శ్రీలక్ష్మి, పోతురాజు, అశోక్, చిరంజీవి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డిడిఓ సెక్రెటరీని సన్మానించిన సర్పంచ్ ఎంపీటీసీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్05**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపుపేట పంచాయతీ డిడిఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న కిట్లంగి బాలకృష్ణను స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ దుస్సాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కవరపు పేట పంచాయితీలో సుమారు పది సంవత్సరాలు డిడిఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి పంచాయితీ అభివృద్ధికి కృషి చేసిన సెక్రటరీ బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, బదిలీపై తాను ఎక్కడికి వెళ్లినా వృత్తిరిత్య ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. పంచాయతీలో ఆయన చేసిన సర్వీసును కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యూలర్ "డి.డి" నియమించాలి... పల్ల సురేష్ బాబు

● గిరిజన సంక్షేమ శాఖ మాతృసంస్థకు చెందిన రెగ్యులర్ డిడి అధికారులను నియమించండి
● గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్




**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 5:**పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు(డీ డీ) విభాగంలో గతంలో పలు ఆరోపణలు వచ్చాయని, డీడీని జిల్లా కలెక్టర్ సరెండర్ చేశారు అని,
ఇటు పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయ విభాగంలో ఉప సంచాలకులు అధికారిగా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అధికారిని మరియు
అటు విజయనగరం గిరిజన సంక్షేమ శాఖ విభాగంలో కూడా గిరిజన సంక్షేమ సాధికారత అధికారిగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని అధనపు బాధ్యతలు అప్పగించారు అని, ఐటిడిఏ కార్యాలయంలో సీనియర్ అధికారులు ఉన్నా కూడా ఇతర శాఖల అధికారులకు తెచ్చి అధనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు అని, ఇలా ఎప్పుడూ అదనపు బాధ్యతలు ఇతర అధికారులకు అప్పగించలేదని
అని, ఇది సరైనది కాదని ఇలా అయితే విద్యా సంస్థలకు సమస్యలు, ఇబ్బందులు ఉంటుందని, గిరిజన సమస్యలు, విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడం ఎలా...? అని, అధికారులను ప్రశ్నిస్తున్నాము అని,
పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న పార్వతీపురం ఐటిడిఏ డీడీగా మరియు విజయనగరం సాధికారత అధికారిగా మాతృ సంస్థకు చెందిన అధికారులను నియమించాలని,
పార్వతీపురం ఐటిడిఏ డీడీ విభాగంలో సూపరింటెండెంట్ అధికారిగా ఆ విభాగంలో సీనియర్ అధికారిని నియమించాలని, ఇప్పటికే ఐటిడిఏ కార్యాలయంలో వివిధ విభాగాల్లో కొన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఆ స్థానాల్లో ఖాళీలను నింపాలని,
ప్రభుత్వ పాలకులు, అధికారులు స్పందించాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదు

- రాష్ట్రంలో మహిళల పాలిట చీకటి పాలన
- వరుదు కళ్యాణి ఫైర్
- విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు గ్యారెంటీ లేదు
- బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనేది ఒట్టిదే
- మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదు
- ఇది మంచి ప్రభుత్వం కానే కాదు. ఇది నిజం
- వరుదు కళ్యాణి స్పష్టీకరణ
- కాలిన కాగితాలకున్న విలువ ఆడబిడ్డల ప్రాణాలకు లేదు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పుంగనూరులో అదృశ్యమైన బాలిక మృతి
- దర్యాప్తు లేకుండానే కేసు నీరు గార్చాలని చూస్తున్న పోలీసులు
- ప్రెస్‌మీట్‌లో వరుదు కళ్యాణి ఆక్షేపణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 5 :** పుంగనూరులో గత ఆదివారం అదృశ్యమైన అసిఫియా అంజుమ్ అనే ఏడేళ్ల బాలిక సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో శవమై తేలేదాక పోలీసులు కనిపెట్టలేకపోయారని, ఫిర్యాదు అందినప్పుడే పోలీసులు సరైన రీతిలో స్పందించి ఉంటే ఈరోజు తల్లిదండ్రులకు కడుపుకోత ఉండేది కాదని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. అసిఫియా శరీరంపై గాయాలున్నాయని, పాపకు రక్తస్రావం జరిగిం దని తల్లిదండ్రులు చెబుతుంటే, పోలీసులు మాత్రం ఏ దర్యాప్తు చేయకుండానే కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆక్షేపించారు. సీఎం సొంత జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన జరిగినా, మహిళా హోం మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల పాలిట చీకటి పాలన అన్న వరుదు కళ్యాణి, కూటమి నాలుగు నెలల పాలనంతా ఆడవారికి చీకటి రోజులేనని అభివర్ణించారు.

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగితే, క్షణాల్లో స్పందించిన సీఎం, ప్రత్యేక హెలికాప్టర్‌లో డీజీపీ, సీఐడీ చీఫ్, రెవెన్యూ స్పెషల్ సెక్రటరీలను పంపించారని గుర్తు చేసిన ఎమ్మెల్సీ, ఆ మాత్రం తగలబడిన పేపర్లకున్న విలువ బాలిక ప్రాణాలకు లేదా అని నిలదీశారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో బాలికను చంపేసి నదిలో పడేస్తే ఇంతవరకు పోలీసులు కనీసం మృతదేహాన్ని కూడా కనిపెట్ట లేకపోయారన్న ఆమె, ఇది ఆడవారిని అంతమొందించే ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు, యువతుల రక్షణలో దిశ యాప్ ఒక కవచంలా పని చేసిందన్న వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, దిశ పోలీసులు కూడా అత్యుత్తమ సేవలందించారని చెప్పారు. హోం మంత్రి సొంత నియోజకవర్గంలో ఆమె అనుచరులు ఇద్దరు మహిళలను దారుణంగా హింసిస్తే, తిరిగి బాధితులపైనే కేసులు పెట్టిన గొప్ప ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. యలమంచలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో దర్శిని అనే మహిళను సురేష్ అనే యువకుడు చంపేసినా హోంమంత్రికి చీమకుట్టిన్నయినా లేదన్నారు. ఆ ప్రాంతానికి సన్మానానికి వెళ్లింది తప్ప, బాధితురాలి కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదని తెలిపారు. గత వారం పుంగనూరులో బాలిక అదృశ్యమైనప్పుడు అక్కడే ఉన్న పవన్ కళ్యాన్.. ఆ ఘటనపై స్పందించి ఉంటే బాలిక ప్రాణాలు దక్కేవన్నారు. మంత్రి లోకేశ్ సొంత నియోజకవర్గంలో మూడు ఘటనలు, కోవెల కుంట్లలో మతి స్థిమితం లేని ఆడపిల్లపై అత్యాచారం, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాల ఘటన.. ఇలా మహిళలపై రోజుకో దాడి జరుగుతూనే ఉంటే.. కాపాడమని చెప్పుకోవడానికి ఒక్క వ్యవస్థయినా రాష్ట్రంలో ఉందా అని ఎమ్మెల్సీ నిలదీశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని చెప్పుకొం టున్నారు కానీ, ఆడపిల్లల ప్రాణాలకే గ్యారెంటీ లేదని ఆమె స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కానేకాదని తేల్చి చెప్పారు. ఈ రాష్ట్రంలో మహిళలకు వైయస్సార్‌సీపీ అండగా ఉంటుందన్న వరుదు కళ్యాణి, ఈనెల 9న పుంగనూరులో బాధిత కుటుంబాన్ని జగన్‌గారు పరామర్శిస్తారని తెలిపారు.

## ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం




**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 05:** ఫుట్ పాత్ ఆక్రమణలు,అనధికార పార్కింగ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ సిఐ, జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు,వార్డు ప్లానింగ్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలన పై విమర్శ రాకుండానే లడ్డు వివాదం తెరపైకి.

సీపీఎం నాయకులు విమర్శ.



**కొయ్యూరు,పెన్ పవర్ 5:** వంద రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలోకూటమి ప్రభుత్వం విఫలం అయిన విధానాన్ని ప్రజల నుంచి దారి మళ్లించటానికే లడ్డు వివాదం తెరమీదకి తీసుకువచ్చారని సీపీఎం నాయకులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడల్ విమర్శించారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ తురపాడ గెడ్డ, డౌనూరు, నిమ్మలపాలెం, కుమార్ల లలో సీపీఎం పార్టీ శాఖ మహాసభల సందర్భంగా శనివారం జెండా ఆవిష్కరణ, ఇటీవల మరణించిన సీపీఎం పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం చిన్నయ్య పడల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన లో ఒకటి, రెండు మినహా హామీల్లో ఏమి నెరవేచ్చకపోవటం పై ప్రజలను ద్రుష్టి మళ్లించుట కే తిరుపతి లడ్డు వివాదం తెరపైకి తెచ్చిందని, సుప్రీంకోర్టు స్పష్టమైన ప్రకటన చేసిందని ఆయన స్వాగతించారు. రాజకీయాల కోసం దేవుని ముందుకు లాగటం విడ్డురంగా ఉందన్నారు. ప్రజలు పోరాటం ద్వారా నే సమస్య లు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు అప్పలనాయుడు, క్రిషారావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ గృహాలకు జియో ట్యాగింగ్





- ఆన్లైన్ అనంతరం బిల్లులు మంజూరు
- గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపుపేట పంచాయతీ తూరు మామిడి గ్రామంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, 2016-2019 సంవత్సరాలలో మంజూరు అయిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ గృహాల స్థితిగతులను పరిశీలించారు. గృహ నిర్మాణాలు ఎంతవరకు జరిగాయి. ఇంకా జరగాల్సిన పనులు ఏమిటి అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ సెగ్గే సూరిబాబు మాట్లాడుతూ 2016-17 నుండి 2019-20 లలో మంజూరైన గృహాలను, అసంపూర్తిగా ఉన్న గృహాలను పరిశీలించటం జరుగుతుందని,ఈ గృహాలకు జియో ట్యాగింగ్ ఆన్లైన్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు సంవత్సరాలలో సుమారు మండలంలో 854 గృహాలు మంజూరు కాగా వాటినన్నిటిని లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారులతో లేదా, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఈ రెండు రోజుల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవాలని, జియో ట్యాగింగ్ అయినా గృహాలకు బిల్లులు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులు తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు. తూరు మామిడి గ్రామంలో హౌసింగ్ సర్వేలో పాల్గొన్న వారిలో ఏఈ సూరిబాబు,లకవరపుపేట పంచాయతీ కూటమి నాయకులు శెట్టి రామారావు, గబులంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

A P STATE HOUISNG CORPORATION LTD ASR DISTRICT

STATEMENT SHOWING THE RURAL & GRAMIN 2016-17 to 2019-20 INPROGRESS REPORT OF G K VEEDHI MANDAL.

| S NO | NAME OF THE MANDAL | SCHEME NAME | NO OF HOUSES SANCTIONED | NS | STAGES | | | | | COMP | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | BBL | BL | LL | RL | RC | | |
| 1 | G K VEEDHI | RURAL HOUSING 2016-17 | 250 | 0 | 0 | 0 | 0 | 22 | 210 | 18 | 250 |
| 2 | G K VEEDHI | RURAL HOUSING 2017-18 | 225 | 0 | 0 | 85 | 11 | 23 | 102 | 4 | 225 |
| 3 | G K VEEDHI | RURAL HOUSING 2018-19 | 167 | 0 | 1 | 100 | 2 | 33 | 30 | 1 | 167 |
| 4 | G K VEEDHI | RURAL HOUSING 2019-20 | 39 | 0 | 0 | 35 | 0 | 2 | 2 | 0 | 39 |
| 5 | G K VEEDHI | PMAY-(GRAMIN) 2016-17 | 169 | 0 | 1 | 45 | 8 | 17 | 93 | 5 | 169 |
| 6 | G K VEEDHI | PMAY (GRAMIN) 2017-18 | 4 | 0 | 0 | 3 | 0 | 1 | 0 | 0 | 4 |
| | GRAND TOTAL | | 854 | 0 | 2 | 268 | 21 | 98 | 437 | 28 | 854 |

# ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల సహకారం అవసరం



జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె అభిషేక్ గౌడ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, అక్టోబర్05:** ఓటరు జాబితా సిద్ధం చేయడానికి రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు,వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాలో మార్పులు చేర్పులుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వ్యాలీ నియోజక వర్గంలో 97.68 శాతం,పాడేరు నియోజక వర్గంలో 96.63, రంపచోడవరం లో 98.21 శాతం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీలు నివేదికల మేరకు డూప్లికేట్ ఓటర్లు,మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు.ఓటరు రేషనలైజేషన్ ప్రక్రియ పక్కాగా జరుగుతోందన్నారు.స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారిని నియమిస్తామన్నారు.18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరులు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఫారం 6- 861,ఫారం 7-853, ఫారం 8-786 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ఈ సమావేశంలో ఆర్.ఓ.బి. పద్మాపతి,ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సానాయి గంగరాజు, వైసిపి వి.రాంబాబు,సిపిఐ ఎం వి.హెచ్ దాస్,కాంగ్రెస్ వి.కృష్ణారావు, టిడిపి ప్రతినిధి వి. జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితురాలుకి నిత్యవసర సరుకులు అందజేత



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్5:** మండలంలోని నల్లగొండ పంచాయతీ, నల్లగొండ గ్రామం లో సెప్టెంబర్ 7న జరిగిన అగ్గి ప్రమాదంలో గ్రామానికి చెందిన జంపా పార్వతమ్మ ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. ఏ మేరకు శనివారం రాంకీ ఫౌండేషన్ ఎం.డి.శ్రీకాంత్, ప్రాజెక్ట్ మేనేజర్ హరి, ఎన్ వి శ్రీనివాస్ బాధితురాలు పార్వతమ్మకు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పంచాయతీ సర్పంచ్ జంపా రాజకుమారి, టిడిపి ఇన్చార్జి లోతా సింహాచలం, టిడిపి గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు పల్లి అప్పారావు, పొట్టిక సింహాచలం, వార్డ్ నెంబర్ జి.దేవి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో అవినీతి ఉద్యోగులు...మరిశర్ల

- ఉద్యోగులు ఎప్పుడో అవినీతికి పాల్పడి సంపాదించిన డబ్బులో వాటాలకై కొంతమంది నాయకులు ఇప్పుడు డిమాండ్




**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 5 :** ఈరోజు కొత్తగా అధికారంలోకొచ్చిన "కొంతమంది ప్రజాప్రతినిధులు చెరువులు, ఇతర ప్రభుత్వ భూముల ఆక్రమణలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతామని" ప్రకటనలిస్తూ, అక్కడక్కడ ఒకట్రెండు చర్యలు చేపట్టినట్లు చూపిస్తూ, అటు ఆక్రమణదారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణల రావడమే, కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించిన ఉద్యోగుల పైన కూడా వారు అక్రమంగా సంపాదించిన దానిలో కొంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకోవడం చూస్తుంటే ఈ సమాజం ఎటు ప్రయాణిస్తుందో తెలియటం లేదు అని, ఉద్యోగులపై ఈ విధమైన ఒత్తిడి వస్తే దాదాపు ప్రతి ఉద్యోగి ప్రమాదంలో పడినట్లే ఎందుకంటే అవినీతికి అవకాశం ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి లెక్కకు మించిన ఆస్తులు కలిగి ఉండటం సర్వసాధారణంగా జరుగుతుంది అని, కావున ఇప్పటికైనా ఉద్యోగులు అవినీతికి అవకాశం ఉంది. కదా...! అని ఇబ్బడి ముబ్బడిగా అక్రమాలకు పాల్పడితే...? ఎప్పటికైనా అది మన మెడకు చుట్టుకుంటుందని గ్రహించి అవినీతికి దూరంగా ఉండాలని, తద్వారా మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని స్నేహ చైత్ర ఫౌండేషన్ అధ్యక్షులు మరిశర్ల శివుడు నాయుడు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

పలకజీడిలో టిడిపి ఆత్మీయ సమావేశంలో నేతలు





**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్5:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా మండలంలోని యు.చీడి పాలెం పంచాయితీ. పలకజీడిలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. యు. చీడిపాలెం పంచాయితీలో ఉన్న పివిటిజి గ్రామాలకు పీఎంఈవై హౌసింగ్ 84 మందికి మంజూరైన నేపద్యంలో ఇళ్ళు ఏ విధంగా నిర్మించుకుంటే పేమెంట్లు పడుతాయనే విషయమై వివరించారు. అలాగే 50 సం. లు వయస్సు పూర్తయిన ప్రతి ఒక్కరూ కొత్త పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్నటువంటి కొన్ని స్థానిక సమస్యలు కూడా గ్రామస్థులు తెలిపారు. మొన్న జరిగిన వరదల్లో కొట్టుకుపోయిన రోడ్స్ బ్రిడ్జిలు సరిచేయాలని కోరారు. రేషన్ బియ్యం నెలలో 16వ తేదీన ఒక్కసారి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది ఈ విధంగా నెలలో ఒక్కసారి రేషన్ ఇస్తే తాము ఎలా తీసుకుంటామని? గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పలక జీడి గ్రామంలో కనీసం హెల్త్ సబ్ సెంటర్ పెడితే చుట్టుపక్కల గ్రామాలు పిఎల్ కొత్తూరు, పుట్టకోట, గొందుకోట నక్కలమెట్ట తదితర 20 గ్రామాల గిరిజనులకు వైద్య సేవలు అందుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

టిడిపి సభ్యత్వంతో భీమా సౌకర్యం :

టిడిపి సభ్యత్వం పొందినట్లయితే కుటుంబానికి ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం కూడా కలుగుతుందని కనుక ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం పొందాలని టిడిపి నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గొలిసింగి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి, యలమంచిలి వరహాల బాబు, పొటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య, పల్లాల అబ్బాయి రెడ్డి, వనగల స్వామి నాయుడు, గ్రామ కమిటీ సభ్యులు వెంకట్రావు, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కించె బాబురావు, సిరిబాల సత్తిబాబు, తుంపాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ కి నాబార్డ్ ఆధ్వర్యంలోప్రత్యేక వైద్య శిబిరం



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 5:** వాతావరణం లో మార్పులు, సీజనల్ వైద్యులు ప్రభావం తో నాబార్డ్ –రాంకీ పౌండేషన్ ఆధ్వర్యంలో మంపలో ప్రత్యేక వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు రాంకీ పౌండేషన్ మేనేజర్ హరికృష్ణ నేత్రుత్వంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ శిబిరం లో ముఖ్యంగా మహిళాలకు, వృద్ధులు, దిర్గకాలిక వ్యాధిగ్రాస్తులకు రాజేంద్రపాలెం పీహెచ్ సి వైద్యాదికారిణి మన్గో వైద్య పరీక్షలు జరిపి ఉచిత మందులు పంపిణి చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్స్, పౌడర్ మరియు మల్టీ విటమిన్స్ టానిక్స్, ఐరెన్ ట్యాబ్లేట్స్ పంపిణి చేశారు. చిన్న పిల్లలకు సిరాప్స్ అందించారు.మహిళాలు, వృద్ధులు, చుట్టుపక్కల పలు గ్రామాల ప్రజలందరూ ఈ ప్రత్యేక వైద్య శిబిరం సద్వినియోగం చేసుకున్నట్టు రాంకీ పౌండేషన్ మేనేజర్ హరికృష్ణ, వైద్దదికారిణి మన్గో తెలిపారు. ఈ ప్రాంతం లో ఎక్కువగా విటమిన్స్ లోపం ఉన్నట్టు వైద్య దికారిణి తెలిపారు. కార్యక్రమం లో పీహెచ్ సి సిబ్బంది మరియు రాంకీ పౌండేషన్ సిబ్బంది శ్రీను, రామారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజన్ 2047కు సహకరించండి





జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,అక్టోబర్ 05**:దేశం 2047 నాటికి ఎలా ఉండాలి అనే అంశంపై వికసిత్ భారత్ 2047 ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోందని,ఈ ప్రణాళికకు అనుగుణంగా, రాష్ట్ర విజన్ 2047 ప్రణాళికలు తయారు చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, అందులో భాగంగా జిల్లా స్థాయి ప్రణాళికను సిద్ధం చేయడానికి సూచనలు,సలహాలు అందించి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎంపిక చేసిన ఆరోగ్యం, విద్యా నైపుణ్యం, సాంఘిక సంక్షేమం సురక్షిత జీవనం,సుస్థిరత-వాతావరణ సమతుల్యత,తయారీ రంగం-పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయం- ప్రకృతివ్యవసాయం,ఆర్థిక వ్యవస్థలో సమర్ధవంతమైన వృద్ధి, పర్యాటకం-సంస్కృతి, మొదలగు రంగాలలో ఏటా 15శాతం అభివృద్ధి సాధించే దిశగా ప్రణాళికలు తయారు చేయుటకు తగు సూచనలు, సలహాలు,అభిప్రాయాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.వికసిత్ భారత్ - 2047 గూర్చి దాని అమలు, ప్రణాళికలు, లాభాలు గూర్చి జిల్లా ప్రణాళిక అధికారి ఎస్ఎస్ఆర్కే పట్నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఎంపి డాక్టర్.తనూజా రాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా కేసులు ఎక్కువగా ఉన్నాయని, అందుకు తగ్గ రక్త నిల్వలు లేవని తెలియజేస్తూ రక్త సేకరణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అరకు శాశన సభ్యులు మాట్లాడుతూ, కొన్ని గిరిజన తెగలలో అధిక సంతానానికి ప్రాధాన్యత ఇస్తున్నందున ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందని కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలని కోరారు.గిరిజన ప్రాంత పిల్లలకు నూతన విద్యావిధానం కన్నా పాత విధానమే మేలని అభిప్రాయపడ్డారు. మత్స్యగుండం లో అడ్వంచర్ పార్కు, కోల్డ్ స్టోరేజ్ లు, పండిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, రహదారుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గిరిజన యువ ప్రగతి సంస్థ ప్రతినిధి డా. సింహాచలం మాట్లాడుతూ, ఉపాధి కల్పన, నైపున్యాభివృద్ధి, చిన్న పరిశ్రమల ఏర్పాటు, బ్యాంకు రుణాల ఇబ్బందులను వివరిస్తూ వాటిని ఎదుర్కొనేందుకు కొన్ని సూచనలు అందజేశారు. విసిఎఫ్ టాటా ట్రస్ట్ ప్రతినిధి డా. కె. అప్పలరాజు మాట్లాడుతూ రైతులకు అనుగుణంగా వ్యవసాయ నిపుణులు లేరని, రైతులకు తగు సాంకేతికత, ప్రకృతి వ్యవసాయం గూర్చి సలహాలు సూచనలు అందించాలని కోరారు.కొయ్యూరు ఎంపిపి బి.రమేష్ బాబు మాట్లాడుతూ గిరిజనులలో చదువు లేనందున అవగాహన లేమితో ఉన్నారని, వారికి అవగాహన కల్పించాలని, ఆరోగ్య రక్షణ చర్యలపై ఆశాలకు కూడా అవగాహన లేదని, ముందుగా వారికి తగు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో రంపచోడవరం నుండి శాసనసభ్యురాలు శిరీషా దేవి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జిల్లా నుండి సయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, పలువురు జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల, రైతు సంఘాల,వర్తక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులపై దుప్పులవాడలో గ్రామసభ






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పులవాడ పంచాయతీలో 2025 -26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను గురించి సర్పంచ్ కేలేబు కుమారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించటం జరిగింది.ఈ గ్రామసభలో పంచాయితీ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనులను గురించి చర్చించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో అప్పలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి డి ఓ సెక్రెటరీ వెంకటరమణ, పంచాయతీ ప్రజలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మరిగోయిలో జఠిలమైన నీటి సమస్య

- మరమ్మతుపనులు పూర్తికాకుండానే నిధులు స్వాహా.
- నిర్మాణ దశలోనే పనులు ఆపేసిన గుత్తేదారుడు
- మరమ్మతు పనులు చేపట్టి గ్రావిటీ ద్వారా త్రాగునీటిని అందించాలని గ్రామస్తులు డిమాండ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 05.**గుత్తేదారుల నిర్లక్ష్యం వల్ల ఆ గిరిజన గ్రామానికి త్రాగునీరు అందటం లేదు. గ్రామ సభ ఏర్పాటు చేసుకుని పంచాయతీ నిధులు కేటాయించినప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వారి నీటి సమస్య పరిష్కారం కాక సమస్య మరింత జఠిలమైందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్ళితే.. అల్లూరి జిల్లా,ముంచంగిపుట్టు మండలంలో గల అత్యంత మారుమూల బూసిపుట్టు పంచాయతీ, కమ్మరిగొయ్యి గ్రామంలో నీటి కుంట, పైపులు మరమ్మత్తులు పూర్తి చేయకుండానే లక్ష 77 వేల రూపాయలు సదరు గుత్తేదారుడు నిధులు విడుదల చేసుకుని స్వాహా చేసుకున్నట్లు కమ్మరిగొయి గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం గ్రామస్తులు కే సింహాచలం, కే లలిత కుమారి, కే వేణుగోపాల్, కె పండన్న పాత్రికేయులతో మాట్లాడుతూ.. గ్రామంలో గ్రావిటీ ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్న నీటి ట్యాంకు, పైపులు, కుళాయి, నీటి కుండి నిర్మాణ మరమ్మతులు నిమిత్తం గత ఏడాది గ్రామసభలో తీర్మానం చేసి ఆమోదించమన్నారు. పంచాయితీ నిధులను లక్ష 77 వేల రూపాయల నిధులు నీటి వనరుల మరమ్మతులకు కేటాయించుటకు తీర్మానం చేయటం జరిగిందన్నారు. అయితే సదరు గుత్తేదారుడు మరమ్మతులు పనులు పూర్తవకుండానే ఆ నిధులు విడుదల చేసుకున్నట్లు ఈసారి జరిగిన గ్రామసభలో గ్రామస్తులకు తెలిసిందని వెల్లడించారు. సుమారు పది రోజులుగా మరమ్మతు పనులో కూలీలుగా చేసిన వారికి కూడ కూలీ డబ్బులు ఇవ్వలేదని ఆవేదనే వ్యక్తం చేశారు. పూర్తి నిధులు విడుదల చేసుకొని మరమ్మతు పనులు చేపట్టకపోవడం దారుణం అన్నారు. గ్రామంలో నీటి సమస్య జఠిలమై నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టి గ్రావిటీ ద్వారా గ్రామంలో ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి నీటిని అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ జేఈ సాయి కిరణ్ కు పాత్రికేయుడు వివరణ కోరగా సదరు గుత్తేదారుని తీసుకువచ్చి కమ్మరిగొయి గ్రామానికి వెళ్లి త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రమ్మ, నారాయణ, కే లక్ష్మయ్య, కే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన రఘునాధ రావు నాయుడు.

గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన రఘునాధరావునాయుడు.



**చింతపల్లి పెన్ పవర్ 5-** గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఇంజనీర్ గా రఘునాద రావునాయుడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన చింతపల్లిలోనే గిరిజన సంక్షేమశాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించారు. పదోన్నతి పై డిప్యూటీ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ డీఈ గా పని చేసిన చాణిక్య పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురంకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఇంజనీర్ రఘునాధరావు నాయుడు కు ఇంజనీరింగ్ సిబ్బంది. గుత్తేదారులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## ఉచిత ఇసుక ఇవ్వకుంటే ఉద్యమమే






● మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 6) :**ఎన్నికల హామీలలో భాగమైన ఉచిత ఇసుక విధానం అమలు చేయకుంటే పేద ప్రజలకు అండగా ఉద్యమించక తప్పదని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈ అంశంపై ఉమాశంకర్ గణేష్ వైసీపీ నాయకులతో కలిసి శనివారం ఉదయం ఆర్డీవో వి.వి.రమణకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వయంగా మీడియా సమావేశంలో బహిరంగ సభలలో ఉచిత ఇసుకను అందజేస్తామని, అందుబాటులో ఉన్న ఇసుకను ఉచితంగా పట్టుకు వెళ్ళచ్చని చెప్పారని గుర్తు చేశారు. గబ్బాడ ఇసుకర్యాంప్ లో వేల టన్నుల ఇసుక ఉన్నప్పటికీ, ఎందుకు ప్రజలకు అందజేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వారి పొట్ట కొట్టడం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, ఇప్పుడు ఆర్డీవోకు కూడా వినతిపత్రం ఇచ్చామని, మరో 15 రోజుల్లో ఈ సమస్య పరిష్కరించుకుంటే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ నెల 21న సుమారు 5 వేల మంది భవన నిర్మాణ కార్మికులకు అండగా శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నామని ప్రకటించారు. ఇందుకు సంబందించిన పోస్టర్ ను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించామన్నారు. అదే సమయంలో ఇసుక విధానంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు సానుకూలంగా స్పందించి పేద ప్రజలకు ఉచిత ఇసుకను అందించడం ద్వారా భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రుత్తల ఎర్రాపాత్రుడు, సుర్ల గిరిబాబు, బోడపాటి సుబ్బలక్ష్మి, చింతకాయల వరుణ్, ఏకా శివప్రసాద్ , మున్సిపల్ కౌన్సిలర్లు, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా డివి కాళేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్05**: అల్లూరి సీతారామరాజు జిల్లా పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా డివి కాళేశ్వరరావు మాస్టారును జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉగ్రంగి వెంకటగిరి,ఎస్ అప్పలరాజు ప్రకటించారు. అలాగే పిఆర్టియు సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జిగా ఏ ఎస్ కుమార్ ను ప్రకటించారు. మూడు జిల్లాల కన్వీనర్ డి గోపీనాథ్ సమక్షంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ మేరకు డివి కాళేశ్వరరావు,ఏఎస్ కుమార్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## బాల్య వివాహాలకు స్వస్తి పలకండి



బాల బాలికల జీవితంలో వెలుగు నింపండి

**అనంతగిరి, పెన్ పవర్ అక్టోబర్ 5 :** మండలంలోని సి.డి పిఒ సంతోషి కుమారి ఆదేశాల మేరకు కివర్ల పంచాయితీ బొంగిజ గ్రామంలో సూపర్ వైజర్ సునీత ఆధ్వర్యంలో శనివారం బాల్యవివాహం పై అవగాహన సదస్సు గ్రామపంచాయతీ సర్పంచ్ పి ముత్యాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు చరవాణి ద్వారా సమాచారం తెలిపి,బాల్య వివాహాలను నిర్మూలనకు ప్రతియొక్కరు భాగస్వాములై సహకరించాలని,రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు వివిధ రూపాలలో కార్యక్రమాలు చేపడుతుందని బాల్య వివాహం చట్ట ప్రకారం నేరమని బాల్య వివాహం చేసిన,చేసుకున్న,ప్రోత్సహించిన వారిపై రెండేళ్ల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు అంగన్వాడి మహిళా పోలీస్ మీనాక్షి, అంగన్వాడి కార్యకర్తలు,కిషోర్ బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన మద్యం పాలసీ రద్దు చెయ్యకుంటే యువతకు ప్రమాదం

- నూతన మద్యం పాలసి రద్దు చేయాలని తహసీల్దార్ కు వినతి పత్రం
- ఐద్వా మండల అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 05.**రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దు చేయాలని, మహిళలు, ప్రజల మాన ప్రాణాలను దృష్టిలో ఉంచుకోని తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వ ) ఆధ్వర్యంలో శనివారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళ సంఘం అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ విధానాన్ని రద్దు చేయాలని మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందించమన్నారు. గత ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రభుత్వం ఆధీనంలోనే నడిపించేదని, మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమె అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం వల్ల గ్రామాల్లో అధికంగా బెల్టు షాపులు పెరుగుతాయని, గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరగడం వల్ల యువత మత్తు పదార్థాలకు బానిసై చెడిపోయి ప్రమాదం ఉంటుందన్నారు. కుటుంబంలో కల్లోహాలు గొడవలు మరింత పెరిగే అవకాశం ఉందని, స్త్రీ జాతికే రక్షణ లేకుండా పోతుందని, ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రంజిత, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



**అరకులోయ పెన్ పవర్ 5:** అరకులోయ కేంద్రంగా ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, ఆర్ అండ్ బి సిహెచ్ స్కూల్ కాలనీలలో అరకులోయ (జెడ్పీటీసీ) జిల్లా ప్రాదేశిక సభ్యులు
శెట్టి రోషిణి, అశోక్
జిల్లా పరిషత్ నిధులతో రూ.15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే,
శ్రీ రేగం మత్స్యలింగం ,
ఈ సందర్భంగా అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసుల ఇబ్బందులు దృష్టి పెట్టుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన అరకులోయ జెడ్పీటీసీ గారికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజలు ఇది గుర్తు పెట్టుకోవాలని తెలుపుతూ, ఈ నిర్మాణాలు జరిగితే కాలని వాసుల డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలు తీరుతుంది అన్నారు,ఈ కార్యక్రమంలోదఅరకులోయ మండలం
సూపర్ జెడ్పీటీసీ వైసిపి నాయకులు
కమ్మిడి అశోక్ ,అరకులోయ మండలంసూపర్ ఎంపీపీ, వైసిపి నాయకులు
శ్రీ జన్ని నరసింహ మూర్తి ,
అరకులోయ మండలం ఎంపీటీసీలుసమర్డీ శత్రుగుణ,
శ్వభి ,రామ్మూర్తి,ఎల్బీ ,భీమరాజ్ పంచాయితీ రాజ్ డి ఇ ఇ రామం,ఇతర నాయకులు, కార్యకర్తలుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -2047 విజన్ ప్లాన్





- 2029 నాటికి విశాఖ రూపురేఖలు మారిపోవాలి
- సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేస్తూ
- రాష్ట్ర, జిల్లా విజన్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చ
- వివిధ అంశాలపై సలహాలు, సూచనలు అందజేసిన అధికారులు, పారిశ్రామిక వేత్తలు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, అక్టోబర్ 05 :** వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించనున్న స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చ జరిగింది. జిల్లాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రైతు సంఘాల సభ్యులు పలు అంశాలపై ఆచరణాత్మకమైన సలహాలు, సూచనలు అందజేశారు. 2047 నాటికి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేయాలని, కొత్త ఆవిష్కరణలను స్వాగతించాలని, సాంకేతి కతను మరింత పెంపొందించుకోవాలని అభిప్రా యపడ్డారు. రాబోయే ఐదేళ్లలో (2029 నాటికి) విశాఖపట్టణం రూపురేఖలు మారిపోయేలా వినూత్న ప్రాజెక్టులు చేపట్టాలని, విద్య, యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించాలని, వ్యవసాయ రంగంలో ఆధునిక విధానాలను అవలంభించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి చర్చ జరిగింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ఉండాలని, ఆధునిక విధానాలు అనుసరించాలని సభ్యులంతా సలహాలు, సూచనలు చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముందుగా రాష్ట్ర, జిల్లా ప్లాన్ లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాల కాలం పూర్తికాబోతున్న నేపథ్యంలో వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ప్రణాళికలను రూపొందించాల్సి ఉందని, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలకు సమప్రాధాన్యం కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలకు చోటు కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, సుమారు 975 కిలోమీటర్ల తీరప్రాంతం ఉందని గుర్తు చేశారు. వాటి సమతౌల్యత దెబ్బతినకుండా భవిష్యత్తు కార్యాచరణలు రూపొందించుకున్నట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. గ్రోత్ ఇంజిన్స్ ను గుర్తించి ప్రోత్సహకాలను అందించాల్సి ఉందని అన్నారు. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తూ.. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపార అవకాశాలను పెంపొందించేలా శిక్షణలు అందించాలని, వాతావరణ పరిస్థితులను బేరీజు వేసుకుంటూ పంటల ప్రణాళికను రూపొందించాలని సూచించారు. పీపీపీ విధానంలో ప్రాజెక్టులు చేపట్టినట్లయితే భవిష్యత్తు లక్ష్యాలను త్వరితగతిన చేరుకోగలమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూళన, శక్తి వనరుల పునరుత్పాదకత, లింగ సమానత్వం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగాలని అప్పుడే ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని కలెక్టర్ అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. హబ్స్, టెక్నాలజీ సర్వీస్ హబ్ లను అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అవలంభించాలని, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను వినియోగించాలని, మార్కెటింగ్ సదుపాయాలను విస్తృతం చేయాలని అభిప్రాయపడ్డారు. పూర్తి సేంద్రీయ ఆహార పంటలను ప్రోత్సహించటం ద్వారా మానవుల ఆరోగ్యం కాపాడుకోగలమని,, జీవన ప్రమాణాలను పెంచేందుకు అవకాశం కలుగుతుందని సూచించారు.ఐదేళ్ల ప్రణాళికలో భాగంగా 2029 నాటికి విశాఖపట్టణం రూపురే ఖలు మారిపోయేలా కొత్త ఆవిష్కరణలు చేయాల్సి ఉందని, స్థానిక పరిస్థితులను బేరీజు వేసుకొని ముందుకు సాగాల్సి ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తన ప్రజెంటేషన్ లో భాగంగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర జీఎస్డీపీలో జిల్లా వాటా 9.15 శాతం ఉందని అది 15 శాతానికి పెరిగేలా అందరూ సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలను తీర్చుతూ.. మౌలిక వసతులను కల్పిస్తూ ప్రజారోగ్యం, సంక్షేమం దృష్ట్యా మరిన్ని ఉత్తమ చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తాత్కాలిక సమస్యలను అధిగమిస్తూ... దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించే దిశగా సమ్మిళిత విధానాలతో కూడిన ప్రణాళికలు రూపొందించాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని భూమి వినియోగాన్ని పెంచాలని, విద్యా, వైద్య రంగంలో నాణ్యత పెరగాలని, యువతలో నైపుణ్యం పెంచాలని, కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పేర్కొంటూ కలెక్టర్ తన ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం వివిధ రంగాల నిపుణులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాల సభ్యుల నుంచి జిల్లా కలెక్టర్ సలహాలు, సూచనలు స్వీకరించి నమోదు చేసుకున్నారు.

ఈ సమావేశంలో జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, సీపీవో శ్రీనివాసరావు, క్రెడాయ్, ఫిక్కీ, ఆర్.ఐ.ఎన్.ఎల్., వి-సెజ్, బెల్ తదితర సంస్థల ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను పట్టించిన విజిటింగ్ కార్డు.

హత్యకేసును చేధించిన చింతపల్లి పోలీసులు





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 5: -** మద్యం సేవించడం చెడు సహవాసాలే రాజా అర్జున్ హత్యకు కారణాలని సీఐ రమేష్ అన్నారు. మండలంలోని పెదబరడ పంచాయతీ చింతలూరు గ్రామ సమీపంలోని టేకుతోటలో సెప్టెంబర్ 27న లభ్యమైన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కేసును చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో కొన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు చేదించారు. సీఐ రమేష్ శనివారం అందించిన వివరాలు ప్రకారం రాజమండ్రికి చెందిన దొడ్డి రాజ అర్జున్ (50) వడ్రంగి పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఇతడు గత కొద్దికాలంగా మద్యానికి బానిస కావడంతో 20 ఏళ్ల క్రితం భార్య పిల్లలు ఇతనిని విడిచి హైదరాబాద్ వెళ్లి జీవిస్తున్నారు. రాజా అర్జున్ రాజమండ్రిలో తన సోదరీ వద్ద ఉంటూ వడ్రంగి పని చేస్తు జీవిస్తూ, మద్యం అలవాటు ఉన్న మరో ఇద్దరు స్నేహితులు వెంకటేష్, పుష్పరాజ్ లతో కలసి రోజు మద్యం సేవించేవారన్నారు. కార్పెంటర్ పని నిమిత్తం మన్య ప్రాంతానికి వెళ్లాలని నిర్ణయించుకున్న వీరు మన్యప్రాంతానికి వెళ్లే ముందు రాజమండ్రికి చెందిన ఇంటీరియర్ డెకరేషన్ దుకాణ యజమాని వద్ద ముగ్గురూ విజిటింగ్ కార్డులు తీసుకున్నారన్నారు. గత నెల 27న లోతుగెడ్డ కూడలికి ముగ్గురూ చెరుకున్నారన్నారు. మద్యం మత్తులో వీరి మధ్య తగాదాలు నెలకొన్నాయన్నారు. ఈ నేపథ్యంలో మాటలు తూలనాడుతున్న రాజా అర్జున్ ను హత మార్చాలని పుష్పరాజ్, వెంకటేష్ లు నిర్ణయించుకున్నారన్నారు. ఆ పథకాన్ని అమలుపరిచేందుకు లోతుగెడ్డ కూడలిలో నాటు సారా కొనుగోలు చేసి సమీపంలోని టేకు తోటల్లోకి ముగ్గురు చేరుకున్నారన్నారు. రాజా అర్జున్ చేత పూటుగా సారా తాగించారన్నారు. మద్యం మత్తులోనున్న రాజా అర్జున్ ను రాయితో తలపై మోది హతమార్చారన్నారు. సంఘటన స్థలం వద్ద లభించిన విజిటింగ్ కార్డు ఆధారంగా అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది రాజమండ్రి డెకరేషన్ దుకాణ యజమాని వద్దకు వెళ్లి విచారించారన్నారు. ఈ క్రమంలో డౌనూరు వద్ద మద్యం సేవిస్తున్న నిందితులు వెంకటేష్, పుష్పరాజ్ లను తమ సిబ్బంది చాకచాక్యంగా పట్టుకున్నారన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని సీఐ తెలిపారు. కేసును చేదించి, నిందితులను చాకచాక్యంగా పట్టుకున్న చింతపల్లి అన్నవరం ఎస్సైలు అరుణ్ కిరణ్, వీరబాబు లతోపాటు హత్య కేసు చేదించడంలో సహకరించిన పోలీసులను తమ శాఖ ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందన్నారు.

# పంచాయతీ కార్యదర్శి గా శ్రీనివాస్ సేవలు ఎనలేనివి.

బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు పలికిన సర్పంచ్ దంపతులు. సచివాలయ సిబ్బంది.





**చింతపల్లి పెన్ పవర్ 5:-** కొమ్మంగి పంచాయతీ కార్యదర్శిగా కొరుప్రోలు శ్రీనివాస్ అందించిన సేవలు ఎనలేనివని ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి లక్ష్మి, సచివాలయ కన్వీనర్ పాంగి గుణబాబు దంపతులు అన్నారు. పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ కావడంతో కొమ్మంగి సచివాలయ సిబ్బంది శనివారం ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులకు సర్పంచ్ లక్ష్మి గుణబాబుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ దంపతులు సహా, సచివాలయ సిబ్బంది శ్రీనివాస్ దంపతులకు పూలమాలవేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి కార్యదర్శిగా శ్రీనివాస్ అందించిన సేవలు ఎనలేనివి అన్నారు. పంచాయతీలోని గ్రామాలలో ఎటువంటి సమస్య తలెత్తినా తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి శ్రీనివాస్ అన్నారు. అటువంటి చిత్తశుద్ధి కలిగిన ఉద్యోగి బదిలీ కావడం బాధాకరమే అయినప్పటికీ ఉద్యోగులకు బదిలీ అనేది సర్వసాధారణం అన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తిగా ఎక్కడకు వెళ్లినా ఇదే విధంగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకే సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు జర్త రూతు, వార్డు సభ్యులు మరియమ్మ, రాములమ్మ, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనుబాబు, వైసీపీ నాయకులు అప్పన్న, లింగన్న దొర, లకే చినబాబు, వివో చిలకమ్మ, వీఆర్వో నాగబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సింహాచలం, మహిళా పోలీస్ మనీషా, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు

**పెన్ పవర్ 5:-** విజయవాడలోని వరద బాధితులకి అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి పేరు పేరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో..ఆయన అధికారులతో సమీక్షించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిటీ అభివృద్ధి తదితర విషయాలపై అధికారులకి ఆయన దిశా నిర్దేశం చేశారు.

ముఖ్యంగా ఎప్పటి పని అప్పుడే అయిపోవాలని.. పెండింగ్ ఉంటే ఊరుకోనని తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పలువురు మంత్రికి వినతి పత్రాలు అందచేశారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకి న్యాయం చేయాలని స్పాట్‌లోనే అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

బుడమేరు తెగిపోయి.. సుమారు ఏడు లక్షల మంది 11 రోజులు నానా అవస్థలు పడిన విషయం తెలిసిందేనన్నారు. 11 రోజుకి 33 డివిజన్లకు గాను.. 29 డివిజన్ల క్లియర్ చేయడం జరిగిందన్నారు. అలాగే మరో నాలుగు డివిజన్లు క్లియర్ కావడానికి 19 రోజులు టైం పట్టిందన్నారు. ఆ 11 రోజులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే స్వయంగా కలెక్టరేట్‌లో ఉండి.. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని, అధికారులందరిని ఫీల్డ్ కి పంపించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారన్నారు. ఈ రోజు రాష్ట్రానికి దాదాపు రూ. 450 కోట్లకుపై ఫండ్స్ వచ్చాయని తెలిపారు. ఎందుకంటే ఆ పరిస్థితిని అందరూ కళ్లారా చూశారు కాబట్టే ముందుకు వచ్చారన్నారు.

ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు కూడా స్వయంగా ఇళ్లలోకి తిరిగారన్నారు. అదే విధంగా నెల్లూరు నుంచి చాలా మంది వరద బాధితుల కోసం కూరగాయలు, దుప్పట్లు, ఫండ్స్ ఇలా అనేక రకాలుగా అండగా నిలిచారన్నారు. అలాగే మా నారాయణ ఆర్గనైజేషన్స్ నుంచి రూ. 2.5 కోట్లు మా పిల్లలు ఇవ్వడం జరిగిందన్నారు.నెల్లూరులో రాఘవయ్య రూ. 1 లక్ష ఇచ్చారని, అందుకు ముఖ్యమంత్రి నుంచి వరద బాధితుల కోసం అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. వరద బాధితులకి అండగా నిలిచిన ప్రతీ ఒక్కరూ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. దీని వల్ల ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన వారు అయ్యారన్నారు.

# ముంచంగిపుట్టు ఎంపీడీవోగా శ్రీసాయిహర్ష బాధ్యతలు స్వీకరణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 05:** ముంచంగిపుట్టు మండల ఎంపీడీవో గా శ్రీ సాయి హర్ష శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని 23 పంచాయతీలా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన కిరణ్ కుమార్ భీమవరం బదిలీ కాగా ఆయన స్థానంలో ఎన్టీఆర్ జిల్లా నుండి బదిలీపై ముంచంగిపుట్టు మండలం ఎంపీడీవో గా శ్రీ సాయి హర్ష వచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యం

రూ.57 లక్షల రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన చేసిన గంటా





**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 05 :** జీ.వీ.ఎం.సీ భీమిలి జోన్ లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శనివారం శంకుస్థాపన చేశారు. నగరంపా లెంలో రూ.19.5 లక్షలు, కాపులుప్పాడలో రూ.19 లక్షలు, నిడిగట్టులో రూ.19 లక్షలతో వీటి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళు తుందన్నారు. విశాఖను దేశంలోనే టాప్ 5 నగరాల సరసన చేర్చాలని ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి.ప్రేమ ప్రసన్నవాణి, బీజేపీ భీమిలి ఇంచార్జ్ రామానాయుడు, టిడిపి నాయకులు గాడు వెంకటప్పడు, డి.ఎ.ఎన్. రాజు, గంటా నూకరాజు, వై.అనీల్ ప్రసాద్, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ, ఉప్పాడ రాము సీరపు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున విద్యుత్ స్తంభం

స్తంభం అడుగుభాగం విరిగిపోయి కూలిపోయే ప్రమాదం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 05.** విద్యుత్ స్తంభం అడుగుభాగాన విరిగి ప్రమాదకరంగా మారాయి. ఏ సమయంలో నేల కూలుతాయో అని చుట్టుపక్కల గృహాలు కలిగిన వారు బిక్కుబిక్కుమంటున్నారు. ముంచంగిపుట్టు మండలంలో గల సుజనకోట పంచాయతీ, కొత్తసుజనకోట గ్రామంలో ఇనుము విద్యుత్ స్తంభం అడుగు భాగంలో రంధ్రాలు ఏర్పడి విరిగిపోవటంతో పెద్దకర్రల సహాయంతో నిలువబెట్టి ఉన్నట్లు విద్యుత్ వినియోగదారుడు కొటియ సుందర్రావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన గృహము పరిసరాల్లో ఇనుము విద్యుత్ స్తంభం అడుగు భాగంలో విరిగిపోయి ఎప్పుడు కూలిపోతే ఇంటిపై పడిపోయే పెను ప్రమాదం పొంచి ఉందని గ్రహించి విద్యుత్ శాఖ సిబ్బందిని తెలియ జేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో పెద్ద రాటలు కట్టి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టి ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా కర్రల సహాయంతో విరిగిపోయిన ఇనుము స్తంభాన్ని నిలబెట్టి ఉండకపోతే ఎప్పుడో స్తంభం కూలిపోయేదని ఆయన అన్నారు. మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందికి అనేకసార్లు విన్నవించినప్పటికీ కొత్త స్తంభం మారుస్తామని చెప్పటం వరకే తప్ప మార్చడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే విరిగిపోయిన స్తంభం స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కొట్య రవి, రానా, కార్తీక్, గోపాల్, రాజు తదితరులు కోరుచున్నారు.

# వైజాగ్ ఓపెన్ గోల్ఫ్-2024’ విజేతలకు





- మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం
- ఆంధ్రప్రదేశ్ లో త్వరలో గోల్ఫ్ కోర్స్ పర్యాటక అభివృద్ధి కోసం
- అమరావతిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 5 :** .వైజాగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ టోర్నీ -2024 విజేత అంగడ్ చీమా, రన్నరప్ అమాండ్ ఆర్ట్ లను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి దుర్గేష్ ప్రొఫెషనల్ గోల్ఫ్ ను ప్రోత్సహించే ఉద్దేశంతో విశాఖ ఈస్ట్ పాయింట్ గోల్డ్ క్లబ్ వేదికగా టోర్నీలు నిర్వహిస్తున్న పీజీటీఐఈ టోర్నీలో సత్తాచాటిన వారు ప్రైజ్ మనీ పొందటంతో పాటు తమ ర్యాంకింగ్ ను మెరుగుపర్చుకునేందుకు, అంతర్జాతీయ టోర్నీలో అర్హత సాధించేందుకు దోహదపడుతుందని వివరించిన మంత్రి దుర్గేష్.క్రీడలు జీవితంలో భాగం కావాలి..మన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించాలని సూచన,విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో ఆంధ్రప్రదేశ్ లో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటో గ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విశాఖపట్నం లోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ టోర్నీ -2024 విజేతలకు బహుమానాలు అందజేసే కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేత అంగడ్ చీమా, రన్నరప్ అమాండ్ ఆర్ట్ లను మంత్రి కందుల దుర్గేష్ అభినందించి ప్రైజ్ మనీ అందజేశారు. ఆంధ్రప్రదేశ్లో క్రీడలు వెలుగొందాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అమరావతిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు.ప్రొఫెషనల్ గోల్ఫ్ ను ప్రోత్సహించే ఉద్దేశంతో విశాఖ ఈస్ట్ పాయింట్ గోల్డ్ క్లబ్ వేదికగా ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఇండి యా(పీజీటీఐ) ఆధ్వర్యంలో అక్టోబర్ 2 న లాంఛనంగా ప్రారంభం అయిన ‘వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ 2024’ నేషనల్ టోర్నమెంట్ నేటితో ముగిసింది. దేశ విదేశాలకు చెందిన వందలాది మంది క్రీడాకారులు, ప్రొఫెషనల్స్‌తో పాటు ఔత్సాహికులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ ప్రతీ క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలని, క్రీడలు జీవితంలో భాగం కావాలని సూచించా రు. ప్రతీ ఒక్కరు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. భారతదేశంలోని అత్యున్నత స్థాయి ప్రొఫెషనల్ గోల్ఫ్ ను ప్రదర్శించే పీజీటీఐ ప్రతిష్టాత్మక ఈవెంట్ ను సమర్థవంతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ టోర్నీతో దేశ, విదేశీ అగ్రశ్రేణి ఆటగాళ్లను ఆకర్షించడం ద్వారా ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు.ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ (%జూ+జ%) విశాఖపట్నంతో పాటు భారతదేశంలో ప్రొఫెషనల్ గోల్ఫ్ ను అధికారికంగా మంజూరు చేసే సంస్థ అన్నారు. గోల్ఫ్ ఆటను మెరుగుపరిచే లక్ష్యంతో సేవలను అందించడంపై దృష్టి పెట్టే ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక గోల్ఫ్ కోర్స్ అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత గోల్ఫ్ కోర్స్ కు ఇది వేదిక అయిందని వెల్లడించారు. ఇటువంటి టోర్నీ ద్వారా విశాఖ పర్యాటకాభివృద్ధి సాధిస్తుందన్నారు. కష్టతరమైన ఈ టోర్నీని నిర్వహించిన నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపా రు. ఈ టోర్నీలో సత్తాచాటిన వారు ప్రైజ్ మనీ పొందటంతో పాటు తమ ర్యాంకింగ్ ను మెరు గుపర్చుకునేందుకు, అంతర్జాతీయ టోర్నీలో అర్హత సాధించేందుకు దోహదపడుతుందని మంత్రి దుర్గేష్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) సీఈవో ఉత్తమ్‌సింగ్ మండే, డైరెక్టర్ వికాస్ సింగ్, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు, రామకృష్ణ, దేశ విదేశీ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు..

# మనం సేవా సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం







- అతిపిన్న వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకులకు సత్కారం

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 5:-** అతి పిన్న వయసులోనే సమాజం పట్ల బాధ్యతతో మనం సేవా సొసైటీని స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకులకు మండలంలోని ప్రముఖులు ఘనంగా సత్కరించారు. శనివారం నాడు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మనం సేవా సొసైటీ వ్యవస్థాపకులు పెదిరెడ్ల గౌతం నరేంద్ర మహర్షి సొసైటీ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, చింతపల్లి ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం సేవా సొసైటీ సేవలను కొనియాడారు. అతి తక్కువ కాలంలో మనం సేవా సొసైటీని స్థాపించి మండలంలోని పలు ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ వ్యవస్థాపకులు పెదిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్షిను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ సామాజిక సేవే లక్ష్యంగా అనేకమంది నిరుపేదలకు వివిధ రూపాలలో తమ వంతు సహాయం అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. యువత విద్యతో పాటు సమాజ సేవలో భాగస్వాములై ప్రజలకు సేవ చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. నేటి యువతకు మనం సేవా సొసైటీ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. యువతి యువకులు సభ్య సమాజంలో తమ తల్లిదండ్రులు గర్వించే విధంగా మెలగాలని, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కానీ కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి తల్లిదండ్రుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. నేటి సమాజంలో ఇతరులకు సేవ చేసే గుణం కొంతమందికే ఉంటుందని అందులో మొదటి వరుసలో నిలిచేది మనం సేవా సొసైటీ వ్యవస్థాపకులు గౌతమ్ నరేంద్ర మహర్షి, సొసైటీ సభ్యులేనని కొనియాడారు. ఒక్కరితో ప్రారంభమైన మనం సేవా సొసైటీ నేడు దేశవ్యాప్తంగానే కాక ఇతర దేశాలలోనే సభ్యులుగా పలువురు చేరడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాబోయే రోజులలో సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, మరెంతోమందికి సహాయపడాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపకులు గౌతమ్ నరేంద్ర మహర్షికి కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), చేయూత వారియర్స్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దూనబోయిన రమణ, వర్తక సంఘం అధ్యక్ష కార్యదర్శులు, జోగేశ్వరరావు, బేతాళుడు, పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్, ఉపాధ్యాయుడు కే పోతురాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధ్యత మహిళలకు కచ్చితంగా సహాయం అందిస్తాం



**జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి**

**పాయకరావుపేట పెన్ పవర్ సెప్టెంబర్ 6:** భర్తను కోల్పోయిన ఆరుగుల నాగదుర్గకు రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, మరియు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ లతో మాట్లాడి కచ్చితంగా సహాయం అందిస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి పేర్కొన్నారు. ఈ మేరకు బాధ్యత మహిళ ఈరోజు తమను కలిసి కుటుంబం యొక్క స్థితిగతులను తెలియజేశారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వచ్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రక్షణ పోరాట సమితి వ్యవస్థాపకులు ఆరుగురు మోషే, జనసేన పార్టీ నాయకులు తుమ్మలపల్లి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరుగుల కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com